RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

15 జనవరి 2023

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :316

ఎడిటర్: ఎస్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఖమ్మం సభ బీఆర్ఎస్ భవిష్యత్తును నిర్ణయిస్తది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖమ్మం బహిరంగ సభ బీఆర్ఎస్ భవిష్యత్ ను నిర్ణయిస్తుందని మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పారు. ఈ నెల 18 న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభపై మాట్లాడిన మంత్రి సత్యవతి... జిల్లా నుండి లక్షా 20 వేల మందిని బహిరంగ సభకు తరలించాలని సూచించారు. అందరి సహకారంతో కేసీఆర్ మహబూబాబాద్ పర్యటన విజయవంతం అయ్యిందని తెలిపారు. ఈ సంవత్సరంలోనే ఎన్నికలు రాబోతున్నాయని, మహబూబాబాద్ ఎడ్యుకేషన్ హబ్ గా మారబోతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నాయని మంత్రి చెప్పారు. ప్రతిపక్షాల విమర్శలు తిప్పి కొట్టవలసిన అవసరం ఉందని.. ఖమ్మం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దేశమంతా వ్యవసాయం పండుగ కావాలి

**తెలంగాణ సాధించిన విప్లవాత్మక ప్రగతి**
**యావత్ దేశానికి నమూనా కావాలి**
**దేశమంతా పాడిపంటలు.. పచ్చని సిరులతో తులతూగాలి**
**దేశ, రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ వ్యవసాయ రంగంలో సాధించిన విప్లవాత్మక ప్రగతి అందించే స్ఫూర్తితో, యావత్ దేశ రైతాంగానికి వ్యవసాయం పండుగైన నాడే భారతదేశానికి సంపూర్ణక్రాంతి చేకూరుతుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని సీఎం కేసీఆర్ దేశ, రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'పంటపొలాల నుంచి ధాన్యపు రాశులు ఇండ్లకు చేరుకున్న శుభ సందర్భంలో రైతన్న జరుపుకునే సంబురమే సంక్రాంతి.. నమ్ముకున్న భూతల్లికి రైతు కృతజ్ఞతలు తెలుపుకునే రోజే సంక్రాంతి పండుగ' అన్నారు.

**తెలంగాణ ప్రగతి దేశానికి నమూనా**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పునరుజ్జీవింప చేసేందుకు చేపట్టిన కార్యాచరణతో తెలంగాణ పల్లెలు పచ్చని పంటపొలాలు, ధాన్యపురాశులు, పాడిపశువులు, కమ్మని మట్టివాసనలతో సంక్రాంతి శోభను సంతరించుకుని వైభవోపేతంగా వెలుగొందుతున్నాయని సీఎం కేసీఆర్ పేరొన్నారు.

వివరాలు 2లో..

# దేశ గౌరవాన్ని తగ్గించకండి

- పాక్, శ్రీలంకతో భారత్‌కు పోలికా?
- సైనికుల ఖ్యాతిని కించపరచొద్దు
- మత విద్వేషాలను రెచ్చగొట్టకండి
- సీఎం కేసీఆర్‌కు కిషన్‌రెడ్డి హితవు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశ ప్రతిష్ఠ, గౌరవాన్ని తగ్గించేలా మాట్లాడటం సీఎం కేసీఆర్‌కు అలవాటుగా మారిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఏమాత్రం ఇంగిత జ్ఞానం ఉన్నా.. గడిచిన ఎనిమిదేళ్లలో దేశంలో ఐఎస్ఐ కార్యకలాపాలు, మత కలహాలు ఎలా తగ్గిపోయాయో గమనించాలన్నారు. "దేశ సైనికుల గొప్పదనాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తారు. పటిష్ఠమైన మన ఆర్థిక వ్యవస్థను పాకిస్థాన్, శ్రీలంకతో పోలుస్తారు. ఇప్పుడు అఫ్ఘానిస్తాన్ అంటారు.. ఇదేం పద్ధతి..? ప్రధాని మోదీని విమర్శించండి. కానీ దేశ గౌరవాన్ని తగ్గించవద్దు.." అని కేసీఆర్‌కు హితవు పలికారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఇలాగే మత విద్వేషాలను రెచ్చగొడితే దేశం అఫ్ఘానిస్తాన్‌లా మారినా ఆశ్చర్యం లేదన్నారు.

**తండ్రిని అడ్డుపెట్టుకుని మంత్రిని కాలేదు**

తాను తండ్రిని అడ్డుపెట్టుకుని మంత్రిని కాలేదని మంత్రి కేటీఆర్‌నుద్దేశించి కిషన్‌రెడ్డి విమర్శించారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా, కష్టపడి ఈ స్థాయికి వచ్చానని చెప్పారు. "విద్యావంతుడు.. కాస్త ఆలోచించి మాట్లాడతారని కేటీఆర్ గురించి తెలంగాణ సమాజం అనుకుంది.. కానీ, ఆయన తండ్రి కంటే దిగజారి మాట్లాడుతున్నారు. సూర్యుడిపై ఉమ్మివేసినట్లుగా ప్రధాని మోదీని విమర్శిస్తున్నారు" అని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం, తెలంగాణకు ఇచ్చిన నిధులపై వివరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, రాజీనామా లేఖతో రావాలని బండి సంజయ్ సవాల్ చేసినా.. సీఎం కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ అంశంపై మిడిమిడి జ్ఞానంతో మాట్లాడే కేటీఆర్ లాంటివారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## క్రిప్టో కరెన్సీని నిషేధించాల్సిందే

- క్రిప్టో కరెన్సీ మొత్తం బూటకమన్న ఆర్బీఐ గవర్నర్
- క్రిప్టో కరెన్సీ జూదంలాంటిదని వ్యాఖ్య
- క్రిప్టోకు విలువ లేదన్న శక్తికాంతదాస్

వివరాలు 2లో..

## ఢిల్లీ సచివాలయంలో సీబీఐ సోదాలు..

**ఏమీ దొరకలేదన్న మనీష్ సిసోడియా**



- ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీబీఐ దర్యాప్తు
- సచివాలయంలోని సిసోడియా కార్యాలయంలో తనిఖీలు
- తానేమీ తప్పుచేయలేదన్న సిసోడియా

వివరాలు 2లో..

# ఏదీ మీ మాట? ఇవ్వండి మా వాటా

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులను వచ్చే కేంద్ర బడ్జెట్‌లో కేటాయించాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కే తారకరామారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణకు నరేంద్రమోదీ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల నిబద్ధతను చాటుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి రాబోయే బడ్జెట్ ఉత్తమ సందర్భమని పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ శాఖలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం అనేకసార్లు కేంద్రానికి లేఖలు రాసిన మంత్రి కేటీఆర్, తాజాగా పరిశ్రమల శాఖకు లభించాల్సిన ఆర్థిక సహాయంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వినూత్న పారిశ్రామిక విధానాలతో అద్భుత పారిశ్రామిక ప్రగతి సాధిస్తున్నామని మంత్రి కేటీఆర్ తన లేఖలో గుర్తుచేశారు. రాష్ట్రంలోకి వస్తున్న పెట్టుబడులకు అనుగుణంగా పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన చేపట్టినట్టు చెప్పారు. ఇందులో భాగంగా దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్‌తోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్ ఫార్మా క్లస్టర్ హైదరాబాద్ ఫార్మాసిటీని నెలకొల్పామని తెలిపారు. ఇటువంటి భారీ పారిశ్రామిక పారులు తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశ పారిశ్రామిక అభివృద్ధికి సైతం


వివరాలు 2లో..



## శరవేగంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో సర్వే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** శరవేగంగా ఎయిర్ పోర్ట్ మెట్రో సర్వే : ఎన్వీఎస్ రెడ్డిఎయిర్‌పోర్ట్ మెట్రో పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించామని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. జనరల్ కన్సల్టెంట్ (జిసి) కోసం బిడ్లు సమర్పించేందుకు ఈ నెల 20 చివరి తేదీ కాగా, నిపుణులైన ఇంజినీరింగ్




## వాళ్ల రాజకీయ జీవితం ఇక ముగిసినట్టే..

- ఆసక్తికరంగా మారిన మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు
- వాళ్ల రాజకీయ జీవితం ముగిసినట్టేనంటూ కామెంట్
- బీఆర్ఎస్ ఆవిర్భావ సన్నాహక సమావేశంలో వ్యాఖ్యలు
- రైతుబంధును దేశ వ్యాప్తంగా పీఎం కిసాన్ పేరుతో అమలు చేస్తాం
- ఈ నెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ
- ఉద్యమ పార్టీ జాతీయ పార్టీగా అవతరించిందన్న హరీశ్
- మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పాలని వ్యాఖ్య

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సన్నాహక సమావేశంలో మంత్రులు హరీశ్ రావు, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. కాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు చేసిన

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ బెదిరింపు కాల్స్



- నాగపూర్ లో గడ్కరీ కార్యాలయానికి మూడు బెదిరింపు కాల్స్
- కొద్ది వ్యవధిలోనే కాల్స్ చేసి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తులు
- అప్రమత్తమైన పోలీసులు
- గడ్కరీ కార్యాలయానికి బందోబస్తు పెంపు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నాగపూర్ లో కేంద్రమంత్రి నితి న్ గడ్కరీ కార్యాల యానికి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. నేడు కొద్ది వ్యవధిలో మూడు బెదిరింపు కాల్స్ రావడం తో పోలీసులు అప్రమత్తమ య్యారు. తొలుత 11.25 గంటలకు ఫోన్ చేసిన గుర్తుతెలి యని వ్యక్తులు, ఆ తర్వాత 11.32 గంటకు, 12.32 గంటలకు ఫోన్ చేసినట్టు గుర్తించారు. హుటాహుటీన గడ్కరీ కార్యాలయా నికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షిం చారు. బెదిరింపు కాల్స్ పై విచారణ

వివరాలు 2లో..

## సికింద్రాబాద్ - విశాఖ మధ్య నేటి నుంచి వందేభారత్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరాబాద్ రైల్వే శాఖ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వందేభారత్ రైలు సంక్రాంతి నుంచి సికింద్రాబాద్, విశాఖపట్నం మధ్య పరుగులు పెట్టనున్నది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి వీడియో లింక్ ద్వారా జెండా ఊపి ఈ రైలును ప్రారంభించనున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు

వివరాలు 2లో..



# కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ బెదిరింపు కాల్స్

- మొదటి పేజి తరువాయి

చేపట్టారు. కాల్ రికార్డులను సేకరించారు. నాగపూర్ లోని గడ్కరీ కార్యాలయం వద్ద బందోబస్తు పెంచారు. ఈ కాల్స్ బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ నుంచి వచ్చినట్టు నాగపూర్ డీసీపీ రాహుల్ మదానే వెల్లడించారు. గడ్కరీ కార్యాలయం వద్దే కాక, ఆయన పాల్గొనే కార్యక్రమాల వద్ద కూడా భద్రత పెంచుతున్నట్టు వివరించారు.

## క్రిప్టో కరెన్సీని నిషేధించాల్సిందే

క్రిప్టో కరెన్సీపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ మరోసారి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ కరెన్సీ మొత్తం బూటకమేనని అన్నారు. దానికి విలువ ఉన్నట్టుగా జనాలను నమ్మిస్తున్నారని చెప్పారు. క్రిప్టో కరెన్సీ జూదంలాంటిదని, దాన్ని నిషేధించాల్సిందేనని అన్నా రు. ఏ ఆర్థిక ఉత్పత్తికైనా, ఆస్తికైనా విలువ అనేది ఉండాలని, కానీ క్రిప్టో కరెన్సీకి విలువ లేదని చెప్పారు. క్రిప్టో కరెన్సీకి ఉన్న విలువ ఒక అభూత కల్పన అని అన్నారు. మన దేశంలో జూదానికి అనుమతి లేదని... డబ్బు పేరుతో జూదం ఆడటాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని చెప్పారు.

# ఢిల్లీ సచివాలయంలో సీబీఐ సోదాలు..

- మొదటి పేజి తరువాయి

ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా సీబీఐ ఢిల్లీ సచివాలయంలో సోదాలు చేపట్టింది. లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆప్ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా కార్యాలయంలో తనిఖీలు జరిపింది.

దీనిపై మనీశ్ సిసోడియా స్పందిస్తూ, సచివాలయంలోని తన కార్యాలయంలో సీబీఐ అధికారులు సోదాలు జరిపారని నిర్ధారించారు. అయితే తన కార్యాలయంలో సీబీఐకి ఏమీ దొరకలేదని అన్నారు. తన కార్యాలయంలో తనిఖీ చేసి లాకర్లు తెరిచి చూశారని, తాను ఏ తప్పు చేయలేదు కాబట్టి, తానేమీ భయపడడంలేదని సిసోడియా స్పష్టం చేశారు. "ఇవాళ సీబీఐ అధికారులు మళ్లీ నా కార్యాలయానికి వచ్చారు. మా ఊర్లోనూ విచారణ జరిపారు. నాకు వ్యతిరేకంగా వారికి ఏమీ లభించలేదు. ఎందుకంటే నేను ఎలాంటి తప్పిదానికి పాల్పడలేదు కాబట్టి" అంటూ సిసోడియా ట్విట్టర్ లో పేర్కొన్నారు.

## శరవేగంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో సర్వే

- మొదటి పేజి తరువాయి

శంషాబాద్ కు సమీపంలోని ఫోర్ట్ గ్రాండ్ అండర్‌పాస్ వరకు ఇప్పటివరకు 21 కిలోమీటర్ల మేర సర్వే పూర్తైందని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ఈ నెలాఖరులోగా మొత్తం సర్వే పూర్తువుతుందని, ఆ తర్వాత అలైన్ మెంట్ మార్కింగ్ ప్రారంభిస్తామన్నారు. స్టేషన్ స్థానాలను గుర్తించడానికి ఢిల్లీ మెట్రో వారు తయారు చేసిన %ఖూ=%, సాధారణ రైల్వే ఇంజనీరింగ్ పద్ధతిని అనుసరించినట్లు చెప్పారు.

# దేశమంతా వ్యవసాయం పండుగ కావాలి

- మొదటి పేజి తరువాయి

తెలంగాణలో వ్యవసాయరంగం సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి మార్గదర్శనంగా నిలిచిందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసే దిశగా లక్షలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న ఒకేఒక్క రాష్ట్రం తెలంగాణ అని స్పష్టంచేశారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఇప్పటివరకు రూ.2,16,000 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. రైతుల సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది తారాణం అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి 1.31 కోట్ల ఎకరాలు మాత్రమే ఉన్న సాగు విస్తీర్ణం నేడు 2.04 కోట్ల ఎకరాలకు పెరిగిందని వివరించారు. ఇది దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక పరిణామమని తెలిపారు. ఒకనాడు దండుగ అన్న వ్యవసాయం రాష్ట్రంలో నేడు పండుగ అయిందని, వ్యవసాయరంగాన్ని నమ్ముకుంటే జీవితానికి ఢోకా లేదనే విశ్వాసం తెలంగాణ రైతుల జీవితాల్లో తొణికిసలాడుతున్నదని, ఇదే విశ్వాసాన్ని దేశ రైతాంగంలో పాదుకొల్పుతామని స్పష్టం చేశారు. ఈ దిశగా యావత్ భారత ప్రజల సహకారంతో, సమిష్టి కృషితో దేశ వ్యవసాయ రంగ నమూనాను సమూలంగా మార్చి గుణాత్మక అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలంతా మకర సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రతి ఇల్లు సిరిసంపదలతో తులతూగాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

# సికింద్రాబాద్ - విశాఖ మధ్య నేటి నుంచి వందేభారత్

- మొదటి పేజి తరువాయి

ఏర్పాట్లు చేస్తున్నారు. రైల్వే మంత్రి, ఇతర కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నట్టు అధికారులు తెలిపారు. ప్రయాణికుల కోసం సోమవారం నుంచి ఈ రైలు రాకపోకలు ప్రారంభిస్తుందని వారు వెల్లడించారు. టికెట్ల రిజర్వేషన్ శనివారం నుంచే ప్రారంభమైనట్టు తెలిపారు. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు 20833 నంబర్‌తో, సికింద్రాబాద్ నుంచి విశాఖకు 20834 నంబర్‌తో ఈ రైలు రాకపోకలు సాగిస్తుందని చెప్పారు. ఈ రైలు వారానికి ఆరు రోజులు మాత్రమే ఉంటుందని, ఆదివారం సర్వీసు ఉండదని తెలిపారు. విశాఖపట్నం నుంచి ఉదయం 5.45 గంటలకు బయలుదేరే వందేభారత్, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 2.15 గంటలకు చేరుకుంటుంది. తిరిగి సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం 3.00 గంటలకు బయలుదేరి రాత్రి 11.30 గంటలకు విశాఖకు చేరుకుంటుంది. రాజమండ్రి, విజయవాడ, ఖమ్మం, వరంగల్ స్టేషన్లలో మాత్రమే రైలు ఆగుతుందని తెలిపారు. రైలులో చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ పేరిట రెండు తరగతుల సీట్లు అందుబాటులో ఉన్నాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖకు చైర్‌కార్‌కు రూ.1665, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌కు రూ.3,120గా టికెట్ ధరను ఖరారు చేశారు. తిరుగు ప్రయాణంలో విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు చైర్‌కార్ టికెట్‌కు రూ.1,720, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌కు రూ.3,170గా చార్జీలను ఖరారు చేశారు. ఈ రైలులో ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనం అందజేస్తారు. ఈ కారణంగా టికెట్ ధరల్లో మార్పు ఉన్నట్టు అధికారులు తెలిపారు.

# శరవేగంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో సర్వే

- మొదటి పేజి తరువాయి

కన్సల్టెంట్లను వచ్చే నెల మొదటి వారంలో నియమించుకుంటామని ప్రకటించారు. ఈలోగా మెట్రో అలైన్‌మెంట్ సరిదిద్దడం, స్టేషన్ల స్థానాలను నిర్ణయించేందుకు సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. శాటిలైట్ ఆధారిత డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ , ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్ పద్ధతుల ద్వారా సర్వే పనులు శరవేగంగా జరుపుతున్నట్లు చెప్పారు.

# ఏదీ మీ మాట? ఇవ్వండి మా వాటా

- మొదటి పేజి తరువాయి

ఇతోధికంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ వంటి నినాదాలు, విధానాలను బలంగా నమ్మితే.. వాటిని నిజం చేయగలిగే శక్తి కలిగిన తెలంగాణ వంటి అభివృద్ధిపథ రాష్ట్రాలను ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలు మరింత బలంగా మారినప్పుడే దేశ ప్రగతి వేగం పెరుగుతుందని తెలిపారు. మోదీ ప్రభుత్వం తన చివరి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందున తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధికి దోహదపడే అంశాలపై సానుకూలంగా స్పందించాలని కోరారు.

**లేఖలో ప్రస్తావించిన ప్రధాన అంశాలు**

జహీరాబాద్ నిమ్జ్ (నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్)లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు ఇవ్వాలి. రూ. 9,500 కోట్ల విలువైన నిమ్జ్ కోసం కనీసం రూ.500 కోట్లు అయినా ఈ బడ్జెట్‌లో కేటాయించాలి. హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్లకు నిధుల కేటాయింపు, ఇతర విషయాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించాలి. హైదరాబాద్ ఫార్మాసిటీ, జహీరాబాద్ నిమ్జ్‌ను కలిపే రెండు నోడ్స్‌కు దాదాపు రూ.5 వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఇందులో కనీసం 50 శాతం నిధులను వచ్చే బడ్జెట్‌లో కేటాయించాలి.

హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి. ఈ కారిడార్‌లో భాగమైన హుజూరాబాద్, జడ్చర్ల, గద్వాల, కొత్తకోట నోడ్స్‌ను తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. ఇందుకోసం సుమారు రూ. 5000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో కనీసం రూ.1,500 కోట్లు కేటాయించాలి. ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీం (టీఐఈఎస్) పథకం కింద జడ్చర్ల ఇండస్ట్రియల్ పార్‌లో కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (సీఈటీపీ) ఏర్పాటు చెయ్యాలి. ఇందుకోసం అవసరమైన గ్యాస్‌ను వెంటనే కేటాయించాలి. బ్రౌన్ ఫీల్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల మంజూరు, అప్‌గ్రెడేషన్ చేపట్టాలి. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) యూనిట్‌ను మళ్లీ ప్రారంభించాలి. హైదరాబాద్‌లో నేషనల్ డిజైన్ సెంటర్‌ను ఏర్పాటు చెయ్యాలి. హైదరాబాద్ ఫార్మాసిటీకి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్‌లో హైదరాబాద్‌ను చేర్చాలి.

వరంగల్ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్ (కేఎంటీపీ) అభివృద్ధికి కేంద్రం రూ.500 కోట్ల మూలధన ప్రోత్సాహం అందించేందుకు వీలున్నది. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించాలి. సమగ్ర పవర్‌లూమ్ క్లస్టర్ డెవలప్‌మెంట్ సీమ్ (సీపీసీడీఎస్) కింద టెక్స్‌టైల్ పార్, వీవింగ్ పార్, అప్పారెల్ పార్‌లతో కూడిన మెగా పవర్‌లూమ్ క్లస్టర్‌ను సిరిసిల్లకు మంజూరు చెయ్యాలి. ఇన్-సిటూ పథకం కింద పవర్‌లూమ్‌ల అప్‌గ్రెడేషన్ చేపట్టాలి. ఎన్‌హెచ్‌డీపీ కింద బ్లాక్ లెవెల్ హ్యాండ్లూమ్ క్లస్టర్లు మంజూరు చెయ్యాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని ఏర్పాటుచెయ్యాలి. చేనేత రంగానికి జీఎస్టీని మినహాయించాలి. హైదరాబాద్‌లో నేషనల్ ఏవియేషన్ యూ నివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటుచెయ్యాలి. హైదరాబాద్ ఐటీ అభివృద్ధికి ఐటీఐఆర్‌ను తిరిగి మంజూరు చేసే విషయాన్ని పరిశీలించాలి. లేనిపక్షంలో దానికి సమానమైన ప్రాజెక్టు ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం ఖమ్మంలో సెయిల్ ద్వారా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చెయ్యాలి. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందివ్వాలి.

# వాళ్ల రాజకీయ జీవితం ఇక ముగిసినట్టే..

- మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బీజేపీలో చేరితే అది ఆత్మహత్యే అని.. వాళ్ల రాజకీయ జీవితం ముగిసినట్టే అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్‌రు, బీజేపీకి ఎలాంటి ఆస్కారం లేదని పేర్కొన్నారు. అయితే.. ఇటీవల ఆసక్తికరంగా మారిన మాజీ ఎంపీ పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి వ్యవహారం నేపథ్యంలో హరీశ్ రావు వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. గతంలో కరీంనగర్‌లో నిర్వహించిన సింహగర్జన చరిత్రాత్మక సభగా మిగిలిపోయిందన్న హరీశ్ రావు.. దేశ రాజకీయాలను మలుపు తిప్పబోయే సభ ఖమ్మంలో జరగబోతోందన్నారు. దేశం మొత్తం తెలంగాణ పథకాలను తెలంగాణ అభివృద్ధిని మెచ్చుకునే స్థాయికి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సభకు ఢిల్లీ, కేరళ, పంజాబ్ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విచ్చేస్తున్నారని.. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, సీపీఐ జాతీయ కార్యదర్శి రాజాకు వస్తారని తెలిపారు.

అమెజాన్ రిపబ్లిక్ డే సేల్ ఎ రిఫ్రిజిరేటర్లు, మైక్రో వేవ్స్, వాషింగ్ మెషిన్లు మొదలగు అప్లయన్సెస్‌పై 65% వరకు తగ్గింపు

"ఖమ్మం సభ చారిత్రాత్మక సభ, ఇలాంటి సభలో పాల్గొనే అవకాశం మనందరికీ అదృష్టంగా భావించాలి. కేసీఆర్ ఎదుగుదల నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఎదుగుదల. మహబూబాబాద్ జిల్లా నుంచి లక్ష మందితో సభకు విచ్చేస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు. గతంలో మహబూబాబాద్ జిల్లా నీళ్లు నీళ్లు అనే కలవరించేవవాళ్లు ఇప్పుడు నీళ్లు చాలు అనే దాకా వచ్చింది. ఇది కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుతోనే సాధ్యమైంది. రైతు శ్రేయోభిలాషి కేసీఆర్ ప్రభుత్వం. రైతుబంధు కింద 65 వేల కోట్లు డైరెక్ట్‌గా రైతుల ఎకౌంట్లో వేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. కేంద్రంలో అధికారుల బీజేపీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని పెట్టుబడి రెట్టింపు చేసి రైతులకు తీరని నష్టం చేసింది బీజేపీ ప్రభుత్వం." అంటూ హరీశ్ రావు విమర్శించారు.

కేసీఆరే లేకపోతే ఎస్సారెస్పీ కాలువలో నీళ్లు పారేవా అంటూ హరీశ్ రావు ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావల్సిన గిరిజన యూనివర్సిటీ ఎందుకు ఇవ్వలేదో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలంటూ నిలదీశారు. సైనిక్ స్కూల్ ఎందుకు ఇస్తలేరో చెప్పాలన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# శ్రీ ధ్యానాంజనేయ మండలి ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి పల్లకి సేవ.....

**రామనామ స్మరణంతో మారుమోగిన ఆలయం....**





(ఎల్బీనగర్ /శుభ తెలంగాణ /జనవరి14)
శ్రీ ధ్యానాంజనేయ మండలి ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సేవ చేసుకున్నారు. ఒక్కసారిగా ఆలయం అంతా రామనామ స్మరణంతో మారుమోగింది ఆలయ ప్రాంగణం అంతా కూడా భక్తసాగరమయింది. భక్తులు ఆంజనేయ స్వామి పలుకు సేవలో తరించిపోయారు. అనంతరం కార్యనిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శనివారం ఆంజనేయ స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంతోమంది భక్తులు వచ్చి స్వామివారికి సేవ చేసుకుంటారని. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతోమందికి ఆరోగ్యం కుదుటపడుతుందని అలాగే వివిధ రకమైన సమస్యల తో బాధపడుతున్న వారికి స్వామివారు వారికి పరిష్కార మార్గాన్ని చూపిస్తారని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని సమస్యలతో సతమవుతున్న వారు స్వామివారి దర్శనం చేసుకుని బాగైన వారు ఎందరో ఉన్నారని స్వామి వారి కృపకు పాత్రులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, నరసింహ, లవణ్య, శ్రీలక్ష్మి, లింగస్వామి, వెంకట్ రెడ్డి, సభాష్, బాలవర్ధిరాజు అలాగే భక్తులు పాల్గొని పల్లకి సేవ చేసుకొని ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందుకున్నారు.

# దేశ గౌరవాన్ని తగ్గించకండి

- మొదటి పేజి తరువాయి

సికింద్రాబాద్‌లో ఆదివారం జరిగే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆహ్వానం పంపించామని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి కానుకగా, వందే భారత్ ఎక్స్‌ప్రెసను ప్రధాని మోదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఇది ఆరో రైలు అని.. దేశవ్యాప్తంగా ఇలాంటి వంద రైళ్లను ప్రారంభించాలన్నదే లక్ష్యమని చెప్పారు. దీని షెడ్యూల్‌ను రైల్వే మంత్రి ఆదివారం ప్రకటిస్తారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల్లో 10 లక్షల ఉద్యోగాల భర్తీలో భాగంగా మూడో దఫా అపాయింట్‌మెంట్ లెటర్లను ఈ నెల 20న ప్రధాని వర్చువల్‌గా.. తాను, కేంద్ర మంత్రి కౌశల్ కిషోర్ హైదరాబాద్‌లో నేరుగా అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో టీబీ నిర్మూలనకు కేంద్రం రూ.146కోట్లు ఇచ్చిందని చెప్పారు. తాను కూడా ఒక టీబీ రోగిని దత్తత తీసుకున్నానని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికీ ఆయుష్మాన్ భారత్‌ను పూర్తిగా అమలుచేయకపోవడం విచారకరమని అన్నారు. మలక్‌పేట ఆస్పత్రి ఘటన దురదృష్టకరమన్నారు.

# తెలంగాణ బిజెపిలో సంస్థాగత మార్పులు?

హైదరాబాద్, :రాష్ట్రంలో అధి కా రం రావడమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ అందుకు తగ్గట్టుగా పార్టీలో సంస్థాగత మార్పులను చేపట్ట నున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్ట పరచకుండా విజయం సాధిం చడం కష్టమని భావిస్తున్న బీజేపీ అధిష్టానం ఆ దిశగా పార్టీలోని వివిధ స్థాయిల్లో నాయకత్వ మా ర్పు చేపట్టబోతున్నట్లు సమాచారం. లీడర్ కేంద్రం గా కాదు%ా% పార్టీ కేంద్రంగా పని చేయాలని నేతలకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునిల్ భన్సల్ సూచించడం చూస్తుంటే రాబోయే కొద్ది రోజుల్లో పార్టీలో సంస్థాగత మార్పులు తప్పవన్న విషయం స్పష్టమవుతోందని నేతలు చర్చించుకుంటున్నారు. తెలంగాణలోని 17 పార్లమెంటరీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో సునిల్ భన్సల్ బుధవారం ప్రత్యే కంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నేతల పనితీరుపై ఆయన స్పష్టమైన మార్గనిర్దేశనం చేసినట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేకపోతే వేటు తప్పదన్న హెచ్చరికను సైతం ఆయన జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల చివరివారంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గాల సమా వేశాలు జరగనున్న నేపథ్యంలో సునిల్ భన్సల్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

రాష్ట్ర స్థాయి మొదలు, జిల్లా, మండల స్థాయి వరకు నేతల బలబలాలు, పనితీరును పార్టీ అధినా యకత్వం నిశితంగా గమనిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. నేతలకు ప్రజల్లో ఉన్న అభిమానం, పార్టీ బలోపేతం కోసం వారు చేస్తున్న కృషి, ఓటర్ల లో ఉన్న పలుకుబడి ఆధారంగా మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు కనిపిసు ్తన్నాయని పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. పార్టీని బూత్, క్షేత్ర స్థాయిలో బలోపే తం చేయ కు ండా అధి కా రం దక్కించు కొ వడం కల్ల అ ని బీజేపీ అగ్ర నా యకత్వం సీరి య స్‌గా భావి స్తున్న ట్లు సమా చారం. రాష్ట్ర వ్యా ప్తంగా వివిధ జి ల్లాల్లో ఉన్న పార్టీ నేతల బలా బ లాల ను పార్టీ అధినాయక త్వం రహస్యంగా బేరీ జు వేస్తున్నట్లు బీజేపీ నేతల్లో అంతర్గతంగా చర్చ జరుగు తోం ది. ఇందుకు బీజేపీ జాతీ య నాయ కత్వం జిల్లాలు, నియోజకవర్గాల వారీ గా నేతల పని తీరుపై రహ స్యంగా సర్వే కొనసాగు తున్నట్లు పార్టీ ముఖ్య నేత ఒకరు చెప్పారు. ఈ నేప థ్యంలో నియో జకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలను విజ యవంతం చేయడంపై నేతలు దృష్టిసారిం చారు. ఈ నెల 16, 17 తేదీల్లో ఢిల్లి%స%లో బీజేపీ జాతీ య కార్యవర్గ సమా వేశాలు ముగిసిన అనంతరం రాష్ట్రంలో పార్టీ సంస్థాగత పదవుల పునవ్య వస్థీ ్తకరణ చోటు చేసుకొ నుందనే చర్చ జోరుగా సాగు తోంది. ఈ నెలాఖ రున జరిగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు వాడీవేడీగా జరిగే అవకాశాలు కని పిస్తున్నాయి. ఈ సమా వేశాల్లోనే ఎన్నికల్లో విజ యం సాధించా లంటే పార్టీ గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల్లో చేయా ల్సిన మార్పులు, చేర్పులపై నేతలకు అధి నాయ కత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసే అవ కాశాలు కనిపిస్తున్నాయి.

# 24వ తేదీన మొదటి వార్షికోత్సవం






- జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు
- తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీడియా రంగంలో కొనసాగుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించేందుకు, బలమైన వేదికగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం ఈనెల 24 వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని టీఎస్ జెఏ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.

ఈ వార్షికోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీడియా మిత్రులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు.
అసోసియేషన్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో జర్నలిస్టులదే కీలకపాత్ర అన్న సంగతి ప్రభుత్వాలు మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఇప్పటికే తమ అసోసియేషన్ ద్వారా జర్నలిస్టుల సంక్షేమం కోరుకొని అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు అక్రిడేషన్ లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని వివరించారు కొంతమంది మీడియా మిత్రులు తమ స్వలాభం కోసం పనిచేస్తున్నారని తమ తోటి జర్నలిస్టులకు ఇబ్బందులు వచ్చినప్పుడు అలాంటి వారు ఎక్కడా కనిపించరని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్ , రాష్ట్ర ప్రచార సహాయ కార్యదర్శి దుర్గం బాలు సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గటిగుండ్ల రాము సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు చిలుకల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ కు ఉత్తమ ఉద్యోగ సత్కారం.




కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉత్తమ ఎంప్లాయ్ గా పిట్లం హాస్టల్ వార్డెన్ పి శాంతి కి ఉత్తమ ఉద్యోగినిగా బిసి సంగం టి యు నిజామాబాద్ వారు సత్కారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా సేవను గుర్తించి ఉత్తమ ఉద్యోగినిగా సత్కరించినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, హాస్టల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి అనుమానాస్పదంగా వ్యక్తి మృతి.

- పలు అనుమానాలకు తావిస్తున్న వైనం.



**మహబూబాబాద్** :మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామ పంచాయితీ పరిధిలోని తోట ధస్రుతండ లో బావిలో పడి వ్యక్తి మృతి చెందారు. గూడూరు ఎస్సై 2 దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం చిర్రకుంట తండ గ్రామస్థుడైనటువంటి లావుడ్యా.బాలు (36) వారికి ఇద్దరు కొడుకులు,భావి దగ్గర లో ఉన్న కరెంట్ తో ఎవరైనా చంపి భావి లో పడవేసార,లేదా చేపలు పట్టడానికి కరెంట్ ను ఉపయోగించి పట్టబోయి ప్రాణాలు వదిలాడ లేక అదే కరెంట్ వైర్ తో ఆత్మహత్య చేసుకున్నాడ అన్నా కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. గ్రామస్థుల తెలిపిన వివరాల ప్రకారం అక్రమ సంబంధం ఉన్నదని,వారే అతడిని చంపి బావిలో పడేశారని,గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారనీ ఎస్సై ధిలిప్ తెలియజేశారు.బావిలో ఉన్న చేపలు కూడా చనిపోయాయని, పలు అనుమానాలకు తావిస్తుందని అని,బాలు భార్య అయినటువంటి జ్యోతి పిర్యాదు మేరకు నా భర్తకు అక్రమ సంభంధం ఉన్నదని ఇపుడు నా భర్తను వాళ్లే చంపి ఉండవచ్చని ఆమె పిర్యాదు చేయడంతో పోస్ట్ మార్ట్ అనంతరం ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపిచామని రిపోర్టర్ ప్రకారం వస్తే యాక్షన్ తీసుకుంటమని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ధిలిప్ తెలిపారు.

## వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం.



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి తాండ వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం నాడు హైదరాబాద్ కు చెందిన, మౌనిక వర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కొరకు మనసుతో ఆలయ డెవలప్మెంట్ కొరకు 5000 రూపాయలు విరాళం అందజేశారని, ఆలయ పూజారి తేజ స్వామి, తెలిపారు.

# ఆటోనగర్ ఇసుక లారిల అడ్డ - (జిహెచ్ఎంసి) కార్మికుల ప్రాణాలతో చెలగాటం

- ప్రమాదకారంగా మారిన ఆటోనగర్ ఇసుక లారీ అడ్డ
- ఆందోళన చెందుతున్న జిహెచ్ఎంసి కార్మికులు



**ఎల్బీనగర్** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో జిహెచ్ఎంసి పరిశుద్ధ కార్మికులకు రక్షణ లేకుండా పోయింది. విజయవాడ నేషనల్ హైవేలో ఆటోనగర్ వద్ద పరిశుద్ధ కార్యక్రమాలకు ప్రాణాంతంగా మారిన హైవే ప్రభుత్వ నిర్లక్ష్యంతో పారిశుద్ధ కార్మికులకు రక్షణ లేకపోవడం దుర్మార్గపు చర్య.. హనుమగల్ హయత్ నగర్ కు చెందిన జెనిగె దుర్గమ్మ అను పారిశుద్ధ కార్మికురాలు రోడ్డు ప్రమాదంలో ఈనెల జనవరి 10 వ తారీఖు రోజున ఆటోనగర్ లో ఇసుక లారి ఢీకొట్టడంతో నాలుగు రోజులుగా ఈఎస్ఐ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం రోజున మరణించడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్,ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## భోగి శుభాకాంక్షలు తెలిపిన జింక నరేష్ ముదిరాజ్



**ఎల్బీనగర్** : అబ్దుల్లాపూర్మెట్ వాసులు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి పండుగ భోగి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం పెడనలో సంక్రాంతి పండుగకు వెళ్ళిన జింక నరేష్ ముదిరాజ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగో భాగ్యాలను ఇచ్చే భోగి సరదాలు పంచె సంక్రాంతి వేడుక ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరం అన్ని శుభాలే సమకూరాలని అనుకున్న పనులను నెరవేరాలని ఏడాది పొడుగునా ఇంటింటా కాంతులు విలసిల్లాలని,కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి భోగి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రవీన్, శివశంకర్,శ్రవణ్,బాలకృష్ణ. శంకర్,శివ,నవీన్ పాల్గొనడం జరిగింది

## ఘనంగా భోగి పండుగ సంబరాలు.



నిజామాబాద్ జిల్లా మోస్ర మండలంలోని వివిధ గ్రామాలలో, గోవూర్ లో భోగి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధి వీధినా మహిళలు ముగ్గులు వేస్తూ భోగి మంటలతో పాలు పొంగించి ఇంటి వాకిలి రంగులవల్లికతో, పిండి వంటలతో చిన్న పెద్దలు కుటుంబాలతో అంగరంగ వైభవంగా భోగి పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మాలో చెడును వీడి మంచిని పొందాలని చల్లగా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మహిళలు కుమ్మరి భాగ్యలక్ష్మి, అమ్ములు, యోగీత, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పచ్చని సంక్రాంతి...

- మూడు రోజుల పండుగ..ముచ్చటైన పండగ.!
- ముగ్గుతోనే స్వాగతం..ముగ్గుతోనే ముగింపు...


**ఎల్బీనగర్** : తెలుగు రాష్ట్రాల్లో నెల రోజుల ముందు నుండే సందడి తెచ్చే పెద్ద పండుగ.తెలుగు లోగిళ్లు రంగులవల్లులతో కళకళలాడుతుంటాయి.పొగమంచుల్లో ఇళ్ళ ముందు కనిపించే రంగురంగుల ముగ్గులు చూడాలంటే రెండు కళ్ళు సరిపోవు.పట్టణాల్లో సంగతి ఏమోగానీ, పల్లెల్లో మాత్రం పెద్ద పండుగ హడావుడి మామూలుగా ఉండదు.సంక్రాంతికి నెలరోజుల ముందు నుంచే ఆడపడుచులు ఇంటి ముందర కళ్ళాపి చల్లి రోజుకు ఒక రకమైన ముగ్గు వేస్తుంటారు. రథం ముగ్గుతో పండుగకు వీడ్కోలు చెప్తాం. అయితే ఈ ముగ్గులు పలు అర్థాలను సూచిస్తాయని పెద్దలు చెప్తుంటారు.

**నింగిలోని చుక్కలను నేలపై పెట్టినట్లుగా...**
ముగ్గులు రాళ్లు రప్పలు లేకుండా ఒక పద్ధతిలో వేసిన ముగ్గు నేల,మేఘాలు లేని ఆకాశానికి సంకేతం. ఒక పద్ధతిలో పెట్టిన చుక్కలు రాత్రివేళ కనిపించే నక్షత్రాలతో పోల్చుతారు. చుక్కల చుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు భూగోళంలో ఎప్పటికప్పుడు కనిపించే మార్పులకు సంకేతం.

**ముచ్చట గొలిపే రథం ముగ్గు.**
ధనుర్మాసం పూర్తయ్య రోజు సమూహికంగా అందరూ వేసే ముగ్గు రథం ముగ్గు.మూడు రోజులతో పూర్తవుతూ అందరికీ ఆనందాన్ని పంచే పండుగను ఘనంగా సాగనంపేందుకు పుట్టినదే రథం ముగ్గు.అందరూ ఒకరికి ఒకరు తోడుంటూ... కలిసి జీవనం సాగించాలి అనే సంకేతాలతో ఒక రకం ముగ్గు తాడును మరొక ఇంటివారి ముగ్గులతో కలుపుతూ పోతుంటారు.

**ముగ్గుతోనే స్వాగతం..ముగ్గుతోనే ముగింపు.**
ఒకరికొకరు స్నేహం, అనురాగం కలుపుకుంటూ ఒకరికొకరూ అనే సమైక్య భావనతో ఒకరి ముగ్గు చివరిని పక్కింటికి ఇలా అందరూ ఆనందంతో రథం ముగ్గుతో పండుగకు ముగింపు పలుకుతారు. మళ్లీ వచ్చే ఏడాది వరకు ఆ ఆనందాలను, ప్రేమను కొనసాగించుకుంటూ ముందుకు పోతారు. ఇలా ప్రేమ,ఆప్యాయత,సమైక్యత కాకుండా పోటీ తత్వం,విభిన్న ఆలోచనలు, నిపుణతల కలయిక ఈ ముగ్గుల వెనుక అంతర్యం.





**ముగ్గుల్లో దాగున్న విశేషాలు...!**
ధనుర్మాసం మొదలయ్యాక ఇంటి ముందు పెద్దపెద్ద ముగ్గులు పెడతారు. బియ్యపు పిండి సున్నంలో కలిపి ఈ ముగ్గులు వేస్తారు. జీవులను పోషించే గొప్ప సాంప్రదాయామే ఇది.చీమలు లాంటి చిన్న జీవులు.. బియ్యపు పిండి తిని.. సున్నం ఘాటుకు అక్కడే ఆగిపోతాయి. ఇంట్లోకి ప్రవేశించవు. మహిళలకు ముగ్గులు వేయడం కూడా ఓ పెద్ద వ్యాయామం కూడాను. ముగ్గులు వేయడానికంటే ముందు...ఇంటిముందు కళ్ళాపి చల్లుతారు. ఇందులోనూ శాస్త్రీయత దాగి ఉంది.అందరూ పంటలు కోసే సమయం కూడా ఇదే.దీంతో అప్పటివరకు పొలాలకే పరిమితమైన తేళ్లు,పాములు లాంటివి.. ఊళ్ళ మీదికి వస్తాయి. ఆవు పేడను నీటిలో కలిపి కళ్ళాపి చల్లడం వలన ఆ వాసనకు ఎలాంటి కీటకాలు ఇంటి పరిసరాల్లోకి రావని పెద్దల మాట. అందులో భాగంగానే ఆవు పేడతో గొబ్బిళ్లు పెడతారు.పేడ నీళ్ల కళ్లాపి చల్లిన ముంగిలి పచ్చ పచ్చని కాంతితో,వింతైన శోభిలీనుతూ ఉంటుంది. పచ్చని ఆ ముంగిలి తెల్లని సున్నం పొడి ముగ్గు వేయడంతో ప్రకృతి సహజమైన ప్రత్యేక అలంకరణను సంతరించుకుంటుంది. నీలాల ఆకాశంలో కాంతులినే నక్షత్రాలను మన ఇంటి ముంగిట్లో దింపినట్లు ముగ్గు పెడితే..ఇంటికి వెలుగైన ఇల్లాలు ముగ్గు చూడు/ ముగ్గందము చూడు/ ముగ్గులో ఉన్న మురిపేము చూడు...'అంటూ మురిసిపోయిందంటే ఆ ఇంట్లో మహాలక్ష్మి అష్ట ఐశ్వర్యాలతో కొలువుతీరిందని అర్థం.. ఇది అసలైన తెలుగు పండుగలకు,సాంప్రదాయాలకు నిలయం,నిలువెత్తు నిదర్శనం మన తెలుగు పండుగలు.పల్లెటూళ్లు పట్టణాలకు పట్టుకొమ్మలని ఊరకే అనలేదు మహానుభావులు,పెద్దలు,, అందుకే ఆశ్చర్య మోజులో పడి తెలుగు పండుగలను దూరం చేసుకోకండి, ఆంగ్లేయుల పండుగలు( జనవరి 1, వాలెంటైన్ డేస్, ఇంకా ఇంగ్లీష్ వాళ్ళవి )తొక్క, తోలు,లాంటి వాటికి దూరంగా ఉండండి, రేపటి తరానికి సరైన విజ్ఞానం అందించి, మంచి మార్గంలో వెళ్లేలా అందరూ కృషి చేద్దాం!!...

# శ్రీ గోదా శ్రీనివాస కళ్యాణం

**అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి జగదీష్ రెడ్డి , సునీత దంపతులు**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అన్నీ తామై గోదా శ్రీనివాస కళ్యోత్సవం జరిపించిన మంత్రి జగదీష్ రెడ్డి దంపతులు ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణంలోని మైదానంలో శ్రీ గోదా దేవి శ్రీనివాస కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.
ఆభరణాలు, పుష్పమాలలతో విశేషంగా అలంకరించిన శ్రీ గోదాదేవి శ్రీ శ్రీనివాస స్వామి వారికి కంకణాలు కట్టి వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం అర్చకులు శ్రీ గోదాదేవి రచించిన 10 పాశు రాలను పఠిస్తూ, వారణ మాయిరం క్రతువు నిర్వహించారు. చివరగా నివేదన, మంగళ హారతితో కళ్యాణ వేడుక ముగిసింది. సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ



మంత్రి జగదీష్ రెడ్డి కుటుంబ సమేతంగా కళ్యాణ వేడుకలో పాల్గొని అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి అన్నీ తామై గోదా శ్రీనివాస కళ్యోత్సవం జరిపించారు.

# దేశానికి దిశా దశలు ఇవ్వబోతున్నారు మన ముఖ్యమంత్రి

**మంత్రి తన్నీరు హరీష్ రావు**




**తొర్రూర్ డివిజన్ :**

- ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు కరీంనగర్లో సింహ గర్జన సభ రాష్ట్ర రాజకీయాల ను మలుపు తెప్పింది
- తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చి రాష్ట్ర సాధనకు కారణమైంది
- అలాంటి సభే ఖమ్మం జిల్లాలోను జరగబోతోంది
- బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత దేశ రాజకీయాలకు మలుపు తిప్పే సభ ఖమ్మం జిల్లాలో జరగబోతుంది
- రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు కేరళ, ఢిల్లీ , పంజాబ్ ముఖ్యమంత్రులు ఖమ్మం రాబోతున్నారు
- దేశానికి దిశా దశలు మన ముఖ్యమంత్రి ఇవ్వబోతున్నారు
- మన రాష్ట్రంలో ఉన్న రోడ్లు, వసతులు, కరెంటు, రైతు పథకాలు మన పక్క రాష్ట్రం ఏపీలో ఉన్నాయా
- కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టి వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తుంది
- రైతు బంధు పేరుతో రైతు అవసరాలు తీర్చిన మహా నాయకుడు మన కేసీఆర్
- రైతుబంధును కాపీ కొట్టిన కేంద్రం కిసాన్ సమ్మాన్ యోచన పేరుతో అమలు చేస్తుంది
- రైతు చనిపోతే గతంలో ఒక్క రూపాయి ఇచ్చిన ప్రభుత్వాలు లేవు , కానీ తెలంగాణ వచ్చాక ఐదు లక్షల రూపాయల రైతు బీమా అందిస్తున్నారు ,..
- ఎన్నికల హామీ కాకపోయినా మిషన్ భగీరథ ను మూడేళ్లలో చెప్పి మరీ అమలు చేసిన దమ్మున్న ముఖ్యమంత్రి మన కేసీఆర్
- ఇంటింటి కీ నీళ్లు ఇవ్వకపోతే ఓటు అడగనని చెప్పిన మహానాయకుడు మన కేసీఆర్ గారు

# సూర్యాపేట జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

● జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్



పండుగలు ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని జిల్లాలోని ప్రజలందరూ సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో కలిసి గొప్పగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సూర్యాపేట జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మట్టి పాత్రలు వాడాలి.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పిట్లం గ్రామ సర్పంచ్ కు శాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి యాదగిరి వారి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మట్టి పాత్రలు వాడుతూ,ప్లాస్టిక్ కి సంబంధించిన వస్తువులు వాడకుండా కాలుష్య నివారణకు సహకరించాలని శాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి యాదగిరి పేర్కొన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి సర్పంచ్ కు మట్టితో తయారుచేసిన పలు వస్తువులను అందజేసి భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ పరిధిలో కాలుష్యం నివారణకై ప్రజలు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు తదితర ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా మట్టి వస్తువులు వాడేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం పట్టణ అధ్యక్షులు కుమ్మరి రమేష్, నాయకులు నర్సా గౌడ్, మంచి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఐకమత్యానికి, స్నేహభావానికి ప్రతీక క్రీడలు

● ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన యాచారం మండలం సీఐ లింగయ్య
● సర్పంచ్ సరిత పాండురంగారెడ్డి సహాయ సహకారంతో లీగ్ ప్రారంభం
● స్వర్గీయ లిక్కి శ్రీనివాస్ రెడ్డి జ్ఞపకార్థంగా
● క్రికెట్ ప్రీమియర్ లీగ్






**ఇబ్రహీంపట్నం,** క్రీడాకారులు క్రీడల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని గ్రామ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగరెడ్డి అన్నారు. యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో సంక్రాంతి పండగ సందర్బంగా గ్రామం లో మనఊరు మనమన బడి ఆధ్వర్యంలో స్వర్గీయ లిక్కి శ్రీనివాస్ రెడ్డి గారి జ్ఞపకార్థం సర్పంచ్ సరిత పాండురంగారెడ్డి సహకారం తో చింతపట్ల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ని నిర్వహిస్తున్నారు.మొదటి బహుమతి 10000/-, రెండవ బహుమతి 5000/-, మొత్తం 8 జట్లు పాల్గొనున్నాయి తెలిపారు. పార్లమెంటుకిముఖ్య అతిథులుగా యాచారం మండలం సీఐ లింగయ్య పాల్గొని టోర్నమెంట్ ని ప్రారంభించడం జరిగింది.
సీఐ లింగయ్య మాట్లాడుతూ యువత కు క్రీడలు చాలా అవసరం అని,యువత మధ్యన ఐక్యత ను పెంచి శారీరకంగా,మానసికంగా దృఢత్వాన్ని పెంచుతాయని, చెడు మార్గాన్ని దూరం చేస్తాయని,ఎక్కడెక్కడో ఉన్న వారిని దెగ్గర చేస్తాయని, ప్రతి పండుగలకు క్రీడాపోటీలు నిర్వహించుకోవడం ద్వారా ఇతర ఆలోచనలు రాకుండా దుబారా ఖర్చు కూడ తగ్గుతుందని తెలిపారు.టోర్నమెంట్ కి ఆర్థిక సహకారం అందించిన సర్పంచ్ ని, నిర్వాహకులను అభినందించారు. అనంతరం సర్పంచ్ సిఐని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో యాదగిరి,ఇబ్రహీం ,వెంకటేష్ , నరేష్ ,మహేష్ ,శ్రీనివాస్,కర్ణాకర్,సిద్దు, శివ, మహేష్, మన ఊరు మన బడి స్థాపకులు పిఈటి మహ్మద్ సాబెర్ తదితరులు పాల్గొన్నారు.

# 18వ తేదీన ఖమ్మం లో జరిగే గౌరవ సీఎం కెసిఆర్ గారి భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి

● పెద్దవంగర BRS పార్టీ మండల ఇంచార్జి , లింగాలగణపురం ZPTC గుడి వంశీదర్ రెడ్డి
● BRS మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర గారు అన్నారు..



**తొర్రూర్ డివిజన్ :** ఈరోజు మండలంలోని మోత్య తండా, రెడ్డికుంట తండా, బావోజీ తండా, B.C తండా మరియు L. B తండల BRS గ్రామ పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా గౌరవ" శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ &RWS శాఖ మంత్రి గారి ఆధ్వర్యంలో పెద్దవంగర మండలం నుండి BRS శ్రేణులు, ప్రజలు, BRS అభిమానులను తరలించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు అందిస్తున్న ఘనత గౌరవ సీఎం కెసిఆర్ గారిదేనని తెలిపారు.
?? ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల నాయకులు శ్రీరాం సుదీర్,గ్రామ పార్టీ ఇంచార్జిలు కనుకుంట్ల వెంకన్న, . మల్లికార్జున చారి, పాకనాటి ఉపేందర్ రెడ్డి, మోత్య తండా సర్పంచ్ ధరవత్ బీమా, బొమ్మకల్ బానోత్ రవీందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా దాస్రు, అంగోత్ సీత్య నాయక్, బానోత్ గోపాల్ , అంగోత్ రవి, జాటోత్ శ్రీనివాస్, నాయకులు బానోత్ శ్రీనివాస్, దరవత్ దేవేందర్, జాటోత్ పులసింగ్, ఉపసర్పంచ్లు గుగులోత్ రవి,జాటోత్ కాంద్య, జాటోత్ కొబ్ల, జాటోత్ భాస్కర్,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు భూక్యా పాండు, బానోత్ హర్య, మండల %ర్% సెల్ ప్రధాన కార్యదర్శి ధరవత్ బాలు,జాటోత్ శంకర్,గ్రామ పార్టీ కార్యదర్శి బానోత్ సోమన్న, జాటోత్ సీతారాం, యూత్ నాయకులు ధరవత్ ఎల్మా తదితరులు పాల్గొన్నారు...

# గొల్ల కురుమల హక్కులకై నిరంతరం సమిష్టిగా కృషి చేయాలి.

## తొర్రూరు ఏఎంసి వైస్ చైర్మన్ విజయ్ యాదవ్.



**తొర్రూర్ డివిజన్ :**గొల్ల కురుమల సమస్యలపై నిరంతరం సమిష్టిగా కృషి చేయాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సంఘం జిల్లా నాయకులు బొమ్మనబోయిన వెంకన్న అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొర్రూరు ఏఎంసి చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి సుధాకర్, పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ భూసాని వెంకన్న జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య లు క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ, గొల్ల కురుమలు రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, దానిని అధిగమించి రాజకీయ పరంగా ఆర్థిక పరంగా అభివృద్ధి సాధించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. గొల్ల కురుమల హక్కుల సాధనకై పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, అలా పోరాడటం వల్ల ఐక్యత, చైతన్యం పెరుగుతుందని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం గొర్రెల పంపిణీకి బదులుగా నగదు బదులు చేస్తానని హామీ ఇచ్చింది. హామీ అమలులో కొంత జాప్యం జరుగుతోంది వెంటనే నగదు బదిలీ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్ల కాపరులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్ల కురుమ నిరుద్యోగా యువతకు దళిత బంధులాగా, ఆధునిక పద్ధతిలో గొర్రెల ఫామ్ లో కొరకు 50 లక్షల రూపాయల రుణాలు ఇచ్చి ప్రభుత్వ ప్రోత్సహించాలని వారు అన్నారు. ఇప్పటికే జిఎంపిఎస్ పోరాట ఫలితంగా 559, 1016 జీవోలను సాధించడం జరిగిందని, ఇంకా కొల్ల కురుమల హక్కులు సాధించుకోవాల్సిన చాలా మిగిలి ఉన్నాయని, ప్రతి గ్రామానికి కమ్యూనిటీ హాలు ప్రభుత్వ నిర్మించి ఇవ్వాలని, ఈ పై డిమాండ్ల సాధన కోసం గొల్ల కురుమల అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు ఎద్దు ఐలయ్య, సంగం సీనియర్ నాయకులు కసరబోయిన వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసాని ఉప్పలయ్య, చేను రామకృష్ణ, మాటేడు సర్పంచ్ శోభబియాకయ్య, సిఐటియు నాయకులు జమ్ముల శ్రీను, ఎద్దు మల్లేష్, దేగ ఉదయ్, ఊడుగుల శ్రీను,బసన బోయిన మహేష్, మురళి, బొల్లు మురళి, హరీష్, బొల్లం నరేష్, ఏకాంబరం, శంకర్, తదితరులు పాల్గొన్నారు

# మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ నూతన మండల కమిటీ ఎన్నిక






**తొర్రూర్ డివిజన్ :**మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తోరూర్ మండలం నూతన కమిటీని శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూర్వ అధ్యక్షుడు ఎండీ మాలిక్ ఆధ్వర్యంలో జరిగిన సంఘం మండల సర్వసభ్య సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ సభ్యుల ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కాసోజు సాయినాథ్ చారి, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి సంతోష్ గౌడ్, కోశాధికారిగా ఎండీ షరీఫ్ లతో పాటు కార్యవర్గం, మరియు గౌరవ సలహాదారులు అబ్బనపురి పూర్ణాచారి, కొత్త వెంకట్ రెడ్డి లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ సంఘ సభ్యులు, పూర్వ కమిటీ సహాయ సహకారాలతో విస్తృత సేవా కార్యక్ర మాలు నిర్వ హిసా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గోదా రంగనాథుల కళ్యాణం



**తొర్రూర్ డివిజన్ :**పట్టణంలోని హరిపిరాల రోడ్డులో ఉన్న 10వ వార్డులోని జలగం బజార్ లో మంగళవారం గోదా రంగనాదుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రజలి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన గోదా రంగనాదుల కళ్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అర్చకులు కళ్యాణ తంతు నిర్వహించారు.గోదాదేవి తిరుప్పావై వ్రతం పాటించి రంగనాథుని భర్తగా పొందిన రోజును భోగిగా పిలుస్తున్నారని పండితులు ప్రవచించారు.దేవుని భర్తగా పొందడం వల్ల భోగభాగ్యాల భోగి అని పేరు వచ్చిందని అర్చకులు పేర్కొన్నారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయ బద్ధంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం సాగింది. చివరగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,స్థానిక వార్డు కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కర్నే నాగజ్యోతి నాగరాజు,కొలుపుల శంకర్,నర్కుటి గజానంద్, పేర్ల జంపన్న, మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు జలగం స్వామి గౌడ్, ఇమ్మడి రాంబాబు,మోహన్ రెడ్డి, రఘుపతి,అల్లం కోటయ్య,తోట అశోక్,దుర్గరాజు వెంకట రామారావు గుమ్మడవెల్లి జగదీశ్వర్, రమేష్,కె. యాదగిరి,ప్రధాన అర్చకులు అల్లహరి శ్యాంసుందర్, అర్చకులు లచ్చన్న, రాము, రాజేష్, ఫణిందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి



**తొర్రూర్ డివిజన్ :**యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా శనివారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు, ఓటములు సమానంగా భావించి, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించి, వారికి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న నవయుగ యూత్ అసోసియేషన్ సేవలు అభినందనీయమన్నారు.యూత్ అధ్యక్షుడు మార్క ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..అమ్మాపురం గ్రామంలో ప్రతి సంక్రాంతికి ఆనవాయితీగా ఆడపడుచులకు రంగవల్లుల పోటీలు నిర్వహించడం, నాటి భగత్ సింగ్ యూత్ నుండి నేటి నవయుగ యూత్ వరకు ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గుంటుక వెంకటేష్, సలహాదారులుగా మార్క శ్రీనివాస్, గట్టు సతీష్, మాచర్ల అరవింద్, గట్టు రాంబాబు, పున్నం సారయ్య, పబ్బోజు విజయ్, పంజాల సంతోష్, పాక మురళి, తుమ్మల సవిందర్ తదితరులు పాల్గొన్నారు.

KPHB డివిజన్ లోని శ్రీ నందమూరి తారకరామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు... ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారు.. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ గారు కలెక్టర్ హరీష్ గారు ..కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు గారు... కార్యక్రమంలో పాల్గొన్న అన్ని డివిజన్ల కార్పొరేటర్లు...



# భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు



**అడ్డగూడూర్ మండల :** తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తుంగతుర్తి శాసనసభ సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com